




అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 187 బుధవారం15అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## బానకచర్ల విషయంలో
# ఏపీని నిలువరించండి

**బానకచర్లపై పోలవరం - బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో లేఖ రాసిన తెలంగాణ**

**బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో వెల్లడి**

**టెండర్, భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని విజ్ఞప్తి**

న్యూఢిల్లీ,:**అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త) :**
పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు జల శక్తి కార్యదర్శికి రాష్ట్ర నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ రాశారు. మిగతా 2లో...





## పాస్‌వర్డ్ మర్చిపోయాను
# అంటే కుదరదు..

**తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు: ఐక్లౌడ్ పాస్‌వర్డ్ ఇవ్వాల్సిందే.. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు ఆదేశం**

**సిట్ పిలిచినప్పుడు ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో పాస్‌వర్డ్ రీసెట్ చేయాలని సూచన**

2లో.

**ప్రభాకర్ రావు దర్యాప్తునకు సహకరించడం లేదని కోర్టుకు తెలిపిన తెలంగాణ ప్రభుత్వం**

**తదుపరి విచారణ వరకు ప్రభాకర్ రావు అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కొనసాగింపు**



# ఇది దళితుల సమస్య..

**ఐపీఎస్ పూరన్ కుమార్ మృతిపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు**

**ఆత్మహత్య చేసుకున్న ఐపీఎస్ పూరన్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్ గాంధీ**

2లో.

**ప్రణాళికాబద్ధంగా ఆయన కెరీర్‌ను దెబ్బతీశారని విమర్శ**

**ఇది కుటుంబ సమస్య కాదు, దళితుల సమస్య అని వ్యాఖ్య**

**ప్రధాని మోదీ, సీఎం సైనీ వెంటనే స్పందించాలని డిమాండ్**

## విశాఖకు గూగుల్
# డేటా సెంటర్




**సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి**

**ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు**

న్యూఢిల్లీ,:**అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త) :**
ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం. ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నాం. సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. మిగతా 2లో...




# సుప్రీంలో అనుకూల తీర్పు రావచ్చు

**హైకోర్టు తీర్పు తమకు నిరాశ కలిగించింది**

**ఎస్ఎల్‌పి విచారణ రేపు వచ్చే ఛాన్స్**

**మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి**

న్యూఢిల్లీ,:**అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త) :**పాత పద్ధతిలోనే ఎన్నికలు వెళ్లాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు బాధాకరమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఎల్‌పీ గురువారం నాడు విచారణకు వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. సుప్రీం కోర్టులో తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు అన్ని పార్టీలు మద్దతిచ్చాయని, ఇప్పుడు మాట మారుస్తున్నాయని అన్నారుమిగతా 2లో...



## ప్రధాని మోదీ హయాంలో
# జీరో టెర్రరిజం పాలసీ



**భారత్ ను కాపాడే బలమైన కవచం ఎన్ఎస్‌జీ హబ్ : అమిత్ షా**

**హర్యానాలోని మానేసర్‌లో ఎన్ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**కమాండోల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రానికి శంకుస్థాపన**

న్యూఢిల్లీ,:**అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త) :**
ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలకు వ్యతిరేకంగా నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) దేశానికి ఒక బలమైన రక్షణ కవచంలా పనిచేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారు. హర్యానాలోని మానేసర్‌లో మంగళవారం జరిగిన ఎన్ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన భద్రతా సిబ్బందికి ఆయన నివాళులర్పించారు. మిగతా 2లో...

## అగ్రనేత మల్లోజుల
# లొంగుబాటు

**మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..**

**పోలీసులకు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు వేణుగోపాల్ రావు**

**ఆయనతో పాటు మరో 60 మంది కూడా లొంగుబాటు**

**మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసుల ఎదుట హాజరు**

**పార్టీ విధానాలతో విభేదాల వల్లే ఈ నిర్ణయమని సమాచారం**

**దివంగత నేత కిషన్‌జీకి వేణుగోపాల్ స్వయానా సోదరుడు**




## మాగంటి సునీతకు బిఫామ్
# అందించిన కెసిఆర్

హైదరాబాద్,:**అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త)**
:జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాగంటి సునీతా గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరఫున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు. ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్,
మిగతా 2లో...



# ఇది దళితుల సమస్య..

## ఐపీఎస్ పూరన్ కుమార్ మృతిపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,:**అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త) :**
ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ మృతి వెనుక ప్రభుత్వ వివక్ష ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. హర్యానాలో పూరన్ కుమార్ నివాసానికి వెళ్లిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూరన్ కుమార్ మరణం కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన విషయం కాదని, ఇది దళితుల సమస్య అని వ్యాఖ్యానించారు.ప్రభుత్వం ఆయనపై ప్రణాళికాబద్ధంగా వివక్ష చూపిందని, ఆయన మనోధైర్యాన్ని దెబ్బతీసి కెరీర్‌ను నాశనం చేసిందని రాహుల్ ఆరోపించారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, నిష్పక్షపాత విచారణ జరిపించడంలో సీఎం సైనీ పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు.చనిపోయిన తర్వాత కూడా తన భర్తకు సరైన గౌరవం దక్కలేదని పూరన్ కుమార్ భార్య తనతో చెప్పినట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ ఘటనపై ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఈ నెల 7న తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాజకీయంగా దుమారం రేగుతోంది.

# అగ్రనేత మల్లోజుల లొంగుబాటు

## మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..

న్యూఢిల్లీ,:**అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త) :**



మావోయిస్టు పార్టీకి అత్యంత కీలకమైన కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరోలో సభ్యుడిగా ఉన్న అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన తన అనుచరులు 60 మందితో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమానికి ఊహించని షాక్‌గా విశ్లేషకులు భావిస్తున్నారు.గత కొంతకాలంగా పార్టీ అనుసరిస్తున్న విధానాలతో వేణుగోపాల్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతం చేయాలంటే ప్రజల్లోకి బహిరంగంగా వెళ్లడమే సరైన మార్గమని ఆయన భావించినట్లు సమాచారం. ఇదే విషయంపై పార్టీకి ఆయన రాసిన ఓ లేఖ తీవ్ర కలకలం రేపింది. కొన్ని రోజుల క్రితం, దివంగత మావోయిస్టు నేత, తన సోదరుడైన మల్లోజుల కోటేశ్వరరావు (కిషన్‌జీ) పేరుతో రాసిన మరో లేఖలో కూడా ఆయన తన అసంతృప్తిని వెళ్లగక్కినట్లు తెలిసింది.ఈ నేపథ్యంలోనే తాను పార్టీ నుంచి శాశ్వతంగా వైదొలగుతున్నట్లు వేణుగోపాల్ ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల పార్టీలో ఇకపై కొనసాగలేనని స్పష్టం చేస్తూ ఆయన మావోయిస్టు పార్టీని వీడారు. ఈ ప్రకటన చేసిన కొన్ని రోజులకే, తన అనుచరులతో కలిసి గడ్చిరోలి పోలీసుల ఎదుట ఆయన లొంగిపోవడం గమనార్హం. ఆయన లొంగుబాటుకు దారితీసిన కచ్చితమైన కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# మాగంటి సునీతకు బిఫామ్ అందించిన కెసిఆర్



(మొదటి పేజి తరువాయి)
అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరలు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది. ఈ సందర్భంగా కెసిఆర్ వారిని ఆశీర్వదించారు.

# బానకచర్ల విషయంలో ఏపీని నిలువరించండి

(మొదటి పేజి తరువాయి)
. బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు ఆ లేఖలో ఆయన గుర్తు చేశారు.డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా, నిబంధనలు మరియు విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరారు.ఈ విషయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే కేంద్ర జల సంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు లేఖ రాసింది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. పోలవరం - బనకచర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని, టెండర్ ప్రక్రియ మరియు భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని కోరారు.

# పాస్‌వర్డ్ మర్చిపోయాను అంటే కుదరదు..

## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు: ఐక్లౌడ్ పాస్‌వర్డ్ ఇవ్వాల్సిందే..

## ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ,:**అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త్:)**తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయన తన ఐక్లౌడ్ సహా ఇతర క్లౌడ్ ఖాతాల ఐడీ, పాస్‌వర్డ్‌లను ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) తప్పనిసరిగా అందించాలని మంగళవారం స్పష్టం చేసింది. ఈ కేసులో ఆయన అరెస్ట్‌పై మధ్యంతర రక్షణను పొడిగిస్తూనే, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ఆదేశించింది.తాను తన ఐక్లౌడ్ ఖాతా పాస్‌వర్డ్‌ను మర్చిపోయానని, అది చాలా పాతదని ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం, సిట్ ఎప్పుడు పిలిచినా ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో పాస్‌వర్డ్‌ను రీసెట్ చేసి, యాక్టివేట్ చేయాలని ఆదేశించింది. విచారణ బృందానికి అవసరమైన పూర్తి సమాచారాన్ని అందించాలని స్పష్టం చేసింది.విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ప్రభాకర్ రావు దర్యాప్తునకు సహకరించకపోవడం వల్ల కేసులో పురోగతి లేదని తెలిపారు. ఆయన తన డివైజ్‌లను ఫార్మాట్ చేసి కీలకమైన ఎలక్ట్రానిక్ ఆధారాలను నాశనం చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ఈ ఆరోపణలను ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది డి.ఎస్. నాయుడు ఖండించారు. తన క్లయింట్ వ్యక్తిగత ఐక్లౌడ్ పాస్‌వర్డ్ మినహా అడిగిన అన్ని వివరాలనూ సిట్‌కు ఇచ్చారని, ఇప్పటికే 11 సార్లు విచారణకు హాజరై 18 గంటల పాటు ప్రశ్నలకు సమాధానమిచ్చారని తెలిపారు. భద్రతా నిబంధనల ప్రకారమే డిపార్ట్‌మెంట్ కంప్యూటర్ నిపుణులు డేటాను తొలగించారని, అందులో తన క్లయింట్ పాత్ర లేదని వివరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభాకర్ రావు నేతృత్వంలోని ప్రత్యేక బృందం ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, జర్నలిస్టులు, చివరికి న్యాయమూర్తుల ఫోన్లను కూడా అక్రమంగా ట్యాపింగ్ చేసిందన్నది ప్రధాన ఆరోపణ. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేసి అమెరికా వెళ్లారు. ఈ కేసు వెలుగులోకి రావడంతో ఆయన పేరు నిందితుల జాబితాలో చేరింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో జూన్ 8న భారత్‌కు తిరిగి వచ్చి విచారణను ఎదుర్కొంటున్నారు.

# విశాఖకు గూగుల్ డేటా సెంటర్

(మొదటి పేజి తరువాయి)
సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చాం. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం.
విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించా. ఐటీతో చాలా కాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్‌టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం అని చంద్రబాబు అన్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ మద్దతుతో ఇది సాధ్యం అయ్యిందన్నారు. తాను చూసిన ప్రధాన మంత్రులలో మోదీ ప్రత్యేకమన్నారు. విజినరీ, ఆలోచన తీరు, నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ఎవరూ అందుకోలేరని కొనియాడారు. ప్రధాని సారథ్యంలో 2047 కంటే ముందుగానే భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారం అందించారన్నారు. విశాఖపట్నానికి గూగుల్ రావడంతో విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. గూగుల్ డాటా సెంటర్‌కు అన్ని విధాల ఏపీ ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అనేక మార్పులు వస్తాయని... పలు కంపెనీలు గూగుల్ బాటలో పయనించే అవకాశం ఉందన్నారు. నైతిక విలువలతో కూడిన ఏఐ టెక్నాలజీ అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలు అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందంజలో ఉందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను 2047నాటికి సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత ప్రపంచాన్నే మార్చేస్తోందని మరో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నైపుణ్యం ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు రాబోతున్నాయన్నారు.

----------



# వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం

## సుందర్ పిచాయ్‌కు మోడీ అభినందనలు



విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పిచాయ్ చేసిన పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. గిగా సెంటర్ ఏర్పాటు వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఈ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తుంది. దీనిద్వారా ప్రజలందరికీ కృత్రిమ మేధ అందుబాటులోకి రానుంది. మన డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుంది. గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానం మరింత సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. దీనికి ముందు పిచాయ్ స్పందిస్తూ.. విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచు కునేందుకు ప్రధానితో మాట్లాడానని, ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఇదొక చిరస్మరణీయమైన రోజు. విశాఖలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణం కోసం గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, ఏఐ విప్లవంలో భాగం కావడం గర్వంగా ఉంది. ఈ పెట్టుబడులు హెల్త్‌కేర్, వ్యవసాయం, లాజిస్టిక్స్, ఫైనాన్స్ వంటి రంగాల్లో వేగవంతమైన ఏఐ ఆధారిత పరిష్కారాల కోసం తగిన వ్యవస్థను సృష్టిస్తుంది. సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో తగిన తోడ్పాటు లభిస్తుందని గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. దిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతిపెద్ద పెట్టుబడి కావడం విశేషం.

# సుప్రీంలో అనుకూల తీర్పు రావచ్చు

(మొదటి పేజి తరువాయి)
. ఇదిలావుంటే బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఈ నెల 9వ తేదీన హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ఈ ఎస్ఎల్‌పీ పిటిషన్ వేసింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి విధిస్తున్నట్లు రాజ్యాంగంలో ఎక్కడా నిబంధనలు లేవని ఎస్ఎల్‌పీలో తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సుప్రీంకోర్టు మాత్రమే దాన్నో మార్గదర్శక సూత్రంగా నిర్దేశించిందనీ పిటిషన్ లో పేర్కొంది. ప్రత్యేక సందర్భాల్లో రిజర్వేషన్లు కల్పించవచ్చని ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎంతమేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంపై సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం తెలంగాణలో జరిగిందని.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే 2024-25లో రాష్ట్ర జనాభాలో 56.33శాతం మంది బీసీలు ఉన్నారని తెలిపింది. రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు సమర్థించిందని పేర్కొంది. తమిళనాడు గవర్నర్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రస్తావించింది. ప్రభుత్వం శాసనసభలో ఆమోదించి పంపిన బిల్లులకు మూడు నెలల్లోపు గవర్నర్ ,రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే వాటికి ఆమోదముద్ర వేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని.. ఈ విషయాలను పరిగణలోకి తీసుకోవాలంటూ పిటిషన్ లో పేర్కొంది. న్యాయం తమవైపు ఉందని మహేశ్ గౌడ్ అన్నారు. సుప్రీంలో తప్పకుండా అనుకూల తీర్పు వస్తుందని అన్నారు.

# మోదీ హయాంలో జీరో టెర్రరిజం పాలసీ

(మొదటి పేజి తరువాయి)
ఈ కార్యక్రమంలో అమిత్ షా కీలక ప్రకటన చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఎన్ఎస్‌జీ కొత్త హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ముంబై, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, అహ్మదాబాద్, జమ్మూలలో హబ్‌లు ఉండగా, అయోధ్యతో వాటి సంఖ్య ఏడుకు చేరుకుంటుందని వివరించారు. దీనివల్ల ఉగ్రవాద ముప్పును వేగంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు.అక్షరధామ్ ఆలయంపై దాడి, 26/11 ముంబై దాడులు, పలు బందీల విముక్తి ఆపరేషన్ల వంటి క్లిష్టమైన సమయాల్లో ఎన్ఎస్‌జీ చూపిన ధైర్యసాహసాలను ఆయన గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం 'జీరో టెర్రరిజం' విధానాన్ని అనుసరిస్తోందని అమిత్ షా స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు 2019 నుంచి యూఏపీఏ, ఎన్ఐఏ చట్టాలకు సవరణలు, టెర్రర్ ఫండింగ్‌ను అరికట్టేందుకు ఈడీ, పీఎంఎల్ఏకు అధికారాలు, పీఎఫ్ఐపై నిషేధం వంటి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.
సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఆర్టికల్ 370 రద్దు వంటి చర్యలతో ఉగ్రవాదుల వెన్ను విరిచామని ఆయన పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్', 'ఆపరేషన్



మహాదేవ్' వంటి ప్రత్యేక ఆపరేషన్ల ద్వారా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని, ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ పర్యటనలో భాగంగా, రూ. 141 కోట్ల వ్యయంతో 8 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ప్రత్యేక శిక్షణా కేంద్రానికి అమిత్ షా శంకుస్థాపన చేశారు. ఇది కమాండోలకు అత్యాధునిక శిక్షణ అందించనుందని తెలిపారు. అలాగే, 2019 నుంచి సీఏపీఎఫ్ సిబ్బంది 6.50 కోట్ల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడ్డారని ఆయన కొనియాడారు.

## ఖిలా వరంగల్, గీసుకొండ మండల కమిటీల ఎన్నిక




**వరంగల్ బ్యూరో/అక్టోబర్14(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్, జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశానుసారం వరంగల్ జిల్లా,ఖిలా వరంగల్, గిసుకొండ మండల కమిటీ ఎన్నిక మంగళవారం వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఖిలా వరంగల్ మండల కమిటీ అధ్యక్షులుగా కనుకుంట్ల దిలీప్, గిసుగొండ మండల అధ్యక్షునిగా వనపర్తి సర్వేశ్వర్ ని ఎన్నుకోవడం జరిగింది, ఖిలా వరంగల్ మండల ప్రధాన కార్యదర్శిగా కొండబత్తిని పవన్., ఉపాధ్యక్షులుగా సాంబే సంపత్, ప్రచార కార్యదర్శిగా నమాని సాయి పవన్, ని ఖిలా వరంగల్ మండల్ కమిటీగా నియమించడం జరిగింది. నూతనంగా మండల అధ్యక్షునిగా నియామకమైన కనుకుంట్ల దిలీప్ మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం కమిటీ నియమ నిబంధనలకు లోబడి నా యొక్క విధులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ సభ్యులు జవహర్లాల్ నెహ్రూ నాయక్, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు కోమాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 8వ తరగతి విద్యార్థులకు ఎన్ ఎం ఎం ఎస్ స్టడీ మెటీరియల్ అందజేత



**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్ 14 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తాటికొండ గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు హాజరవుతున్న ఎనిమిది మంది 8వ తరగతి విద్యార్థులకు యూత్ ఫర్ సేవ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మేనేజర్ మెంగా అరవింద్ మంగళవారం రోజున స్టడీ మెటీరియల్ మాదిరి ప్రశ్నపత్రాలను అందచేయడంజరిగిందని పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో చదువుకుంటున్న పేద విద్యార్థుల కోసం జాతీయ స్థాయి ఉపకార వేతనం ప్రతి సంవత్సరం అందిస్తున్న విషయం తెలిసిందే,ఈసందర్భంగా పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎక్కువమంది విద్యార్థులకు సంస్థ తరపున స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు అరవింద్ తెలిపారు. విద్యార్థులందరూ ఈ స్టడీ మెటీరియల్ ను పూర్తిస్థాయిలో ఉపయోగించి మంచి మార్కులతో స్కాలర్షిప్ పొందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర, లింగమూర్తి, డి శ్రీనివాస్, రవీందర్, యం శ్రీనివాస్, కృపమ్మ, ఎండి సలావుద్దీన్, పిడి గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, సోమేశ్వరి, జగదీష్, రవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పి.డి.ఎస్.యు రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయండి

### -పి.డి.ఎస్.యూ రాష్ట్ర నాయకులు జె.గణేష్




**బయ్యారం/అక్టోబర్ 14(జర్నలిస్ట్ వార్త):** పి.డి.ఎస్.యు రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయ్యాలని పి.డి.ఎస్.యూ రాష్ట్ర నాయకులు జె.గణేష్ పిలుపునిచ్చారు. ఈనెల 28,29,30 తేదీలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) రాష్ట్ర మహాసభలు వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభల సందర్భంగా, మంగళవారం మండల కేంద్రంలోని పలు విద్యాసంస్థలలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథిగా గణేష్ మాట్లాడుతూ, విద్యార్థి ఉద్యమాలలో త్యాగాల చరిత్ర కలిగిన విప్లవ విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ అని ,శాస్త్రీయ విద్యా సాధన లక్ష్యంగా,సమ సమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమిస్తూ 50 వసంతాలను పూర్తి చేసుకుందని, విద్యారంగంలో కనీస వసతుల ఏర్పాటుకై,సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలను నిర్వహించాలని పిలుపు నిచ్చారు .విద్యా వ్యాపారికరణ, కాషాయికరణలను వ్యతిరేకిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషిస్తూ పోరాట తెగువ చూపిస్తూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 4వ మహాసభలను వనపర్తి జిల్లాలో మూడు రోజులు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సందీప్,సంపత్, మనోజ్, స్రవంతి, శ్రీలక్ష్మి, సరస్వతి, వర్షిత, సిద్దు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**రాయపర్తి/అక్టోబర్ 14(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సాదబైనమా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐ చంద్రమోహన్,ఏఆర్ఐ సంధ్య రాణి,సర్వేయర్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ మోసపూరిత విధానాల వల్ల బీసీలకు అన్యాయం

### .బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ స్టేషన్



**ఘన్పూర్/అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త) :**
కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాలవల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బిసి సమాజన్ని వంచిస్తున్నదని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అన్నారు. స్టేషన్ ఘనుపూర్ నియోజకవర్గంలోని చిల్పూర్ మండలం వంగాలపల్లి గ్రామంలో మీడియా జిల్లా కన్వీనర్ కదుగాయ రమేష్ అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బిసి ల కోసం పోరాటం చేస్తోందన్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు, ఎప్పటి నుంచో కట్టుబడి ఉందని, మన ప్రధానమంత్రి బీసీ రేపు స్థానిక సంస్థల ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీ అధికారం లోకి రావాలని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలో వస్తుందని, ఆ తర్వాత ఈ తరపున బీసీ సీఎం అనే విషయం తెలియపరచారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇప్పుడు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కచ్చితంగా తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేస్తాం అని,జనగామ జిల్లాలో అన్ని ఎంపి టిసి, జడ్పిటిసి, సర్పంచ్ వార్డ్ నెంబర్లను కచ్చితంగా గెలుస్తామని ధీమాను వ్యక్తం చేశారు.సంక్షేమ పథకాల ను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైం దని విమర్శించారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 21 బీసీ హామీలను అమలు చేయడం లో విఫలమైందని అన్నారు. తెలంగాణలో బీసీలను ఏకంచేసి కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ మోసపూరిత విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని జనగామ జిల్లా అధ్యక్షులు చౌడ రమేష్ బిజెపి పార్టీ పిలుపునిచ్చారు. బీసీల హక్కుల కోసం పోరాడుతూ, రాబోయే ఎన్నికల లో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో కి తీసుకెల్లి బిజెపి తెలంగాణలో పక్కా అధికారంలోకి రావడం బీజేపీ ప్రధాన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఐలోని అంజి రెడ్డి, భాగాల నవీన్ రెడ్డి, జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్, బిజెపి మీడియా జిల్లా కన్వీనర్ కదుగా య రమేష్, స్టేషన్ఘన్పూర్ మండల అధ్యక్షుడు వెంకట రమణ, చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్, జనరల్ సెక్రటరీ వెలిశాల శ్రీనివాస్, ఆరూరి ప్రణీత, ఆరూరి ప్రవీణ్, మాధవైన ఐలయ్య, మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపజయమెరుగని అపర భగీరథుడు డిఈ రాంబాబు

### .డిఈ ని సన్మానించిన విద్యుత్ ఉద్యోగులు -.విజయవంతంగా సంవత్సరకాలం పూర్తి





**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్14 (జర్నలిస్ట్ వార్త):**
అపజయమెరుగని అపరభగీరథుడు స్టేషన్ ఘన్పూర్ డివిజన్ డిఈ ఆపరేషన్ ఘనపూర్ టిజిఎన్పిడిసిఎల్ రాంబాబు అని, డిఈగా బాధ్యతలు చేపట్టి సంవత్సర కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా డిఈ రాంబాబు ని విద్యుత్ ఉద్యోగులు శాలువా, మెమొంటుతో ఘనంగా సన్మానించారు. సరిగ్గా సంవత్సరం క్రితం స్టేషన్ ఘన పూర్ (డివిజనల్ ఇంజనీర్) డిఈ ఆపరేషన్ ఘనపూ ర్ టిజిఎన్పిడిసిఎల్ గా భాధ్యతలు స్వీకరించిన ఎలి శెట్టి రాంబాబు సంవత్సరంలోనే ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టి అనతి కాలంలోనే దిగ్విజయంగా మంచి పేరు సంపాదించారు.సంవత్సరం క్రితం స్టేషన్ ఘనపూర్ డివిజన్ సమస్యలతో కూడిన విలయం, ఇక్కడికిరావాలంటేనే జంకుతున్నసందర్భంలో సిఎండి కర్ణాటి వరుణ్ రెడ్డి దృష్టి అపర భగీరథుడు అపార అనుభవం కలిగిఉన్న ఎలిశెట్టి రాంబాబు వైపు మళ్ళిం ది వెంబడే ఘనపూర్ డివిజన్ కు వెళ్ళాల్సిందిగా కోరా రు. ఉన్నత అధికారి ఆదేశాలు గతంలో విస్తారమైన ఉమ్మడి జనగాం డివిజనల్ ఇంజనీర్ గా పనిచేసిన అనుభవం ఉత్తమ సేవలు అందించిన ఆయన తాను గతంలో పనిచేసింది విశాల డివిజన్,ప్రస్తుతం తాను చేయాల్సింది చిన్నడివిజన్ గత అనుభవంతో పనిచేసి ఇంకా అభివృద్ధి చేయాలి అనే ఆలోచనతో ఘనపూర్ డిఈగా బాధ్యతలుచేపట్టి అభివృద్ధితోపాటు గుర్తింపు సంపాదిచిన ప్రత్యేఖ ఘనత వారిది. ఒక సంవత్సరం లోనే డివిజన్ లోని సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి అన్ని డివిజన్ల కంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి కనీ,వినీ ఎరుగని స్థాయిలో ఘన పూర్ డివిజన్ ను విద్యుత్ పరంగా అభివృద్ధి చేసిన డిఈగా,ఈ మధ్య కాలంలో శ్రీ మోక్షగుండం విశ్వేశ్వర య్య అవార్డుతో పాటు ఇంకెన్నో అవార్డులతో ప్రశంస లు పొంది ప్రత్యేక గుర్తింపు సంపాదించి గత ఇరువై ఏళ్లలో జరగని అభివృద్ధి సంవత్సర కాలంలోనే చేసి చూపించిన ఘనత, విమర్శికులకు సైతం అభివృద్ధితో సమాధానం ఇచ్చేనైపుణ్యం డీఈ సొంతం.ఈసందర్భం గా మీడియాతో డిఈ మాట్లాడుతూ ఇక్కడి విద్యుత్ వినియోగదారుల ఆప్యాయత,అనురాగం సిబ్బంది సహకారంతో అతి తక్కువ కాలంలోనే విద్యుత్ సరఫ రాలో సమస్యలను నివారించి ఉన్నత అధికారుల సహాయ సహకారంతో స్టేషన్ ఘనపూర్ డివిజన్ ను అభివృద్ధిబాటలో నడప గలుగుతూ ఎన్నో ప్రశంసలు పొందామని అందరి సహ కారంతో ఇంకా ఎన్నో విజ యాలు సాధించాలని ఆశిస్తున్నానన్నారు. విద్యుత్ వినియోగదారులు ప్రతీ క్షణం జాగ్రత్తగా ఉండాలని విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు విద్యుత్ సిబ్బందితో కలిసి భద్రతానియమాలు పాటిస్తూ విద్యు త్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.విద్యుత్ సిబ్బంది ఎల్లవేళలా వినియోగదారుల సేవలో అందు బాటులోఉంటూ భద్రతాసూత్రాలను బోధిస్తూ ప్రమాద రహిత వ్యవస్థ స్థాపనకు కృషి చేయాలని కోరారు.

# బుద్ధుడి ఆలోచనలు సమాజానికి మార్గదర్శకం

### తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి





**నెక్కొండ/అక్టోబర్ 14(జర్నలిస్ట్ వార్త):**బుద్ధుడి ఆలోచనలు సమాజానికి మార్గదర్శకంఅని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మా%శీ%కాల యాదగిరి అన్నారు.మంగళవారం
నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం లో 68వ ధమ్మదీక్ష దినోత్సవ కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సంఘం నెక్కొండ మండల అధ్యక్షులు ఈదునూరి యాకూబ్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి హాజరై బుద్ధుని చిత్రపటానికి క్రొవ్వత్తి వెలిగించి పువ్వులు వేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి బుద్ధివందనం చేయడం జరిగినది, అనంతరం యాదగిరి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న 6 లక్షల మంది తన అనుయాయులతో ధమ్మ దీక్షను తీసుకోవడం జరిగింది, మహారాష్ట్రలోని నాగపూర్ లో ఈ దీక్షను తీసుకొనగా ఆ ప్రదేశానికి దీక్ష భూమిగా నామకరణం చేయడం జరిగింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ 14న ధర్మాదీక్ష దినంగా జరుపుకోవడం జరుగుతుంది, నేటి సమాజానికి బుద్ధుడి ఆలోచనలు ఎంతో ఆచరణీయమని, అష్టాంగ మార్గాలు, పంచశీల సూత్రాలు మానవ జీవితాలను ఎంతో ప్రభావితం చేస్తాయని, అనంతమైన కోరికల మయమే మానవ జీవితమన్నారు. అనంతమైన కోరికలే మానవ జీవితాలను అశాంతికి గురిచేస్తాయని, మనిషి జీవితంలో ఎదగడానికి అగుపించని దైవాలు గాని, శక్తులు గాని లేవని గుర్తు చేశారు. ఆ అగుపించని దైవాలు, శక్తులు మానవ జీవితానికి పనికిరావని, తన జీవితం తన చేతిలోనే ఉందని బుద్ధుడు బోధించారని తెలిపారు. జీవితాన్ని చక్కదిద్దుకోవాల్సిన భాధ్యత, అవసరం తన నడకలోనే ఉందన్నారు, బుద్ధం శరణం గచ్చామి, ధమ్మం శరణం గచ్చామి,సంఘం శరణం గచ్చామి అనే సూక్తులు బుధుడు ప్రబోధించాడన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గ్యార శ్యాం,జిల్లా సలహా దారులు కొంగర సూర్యారావు, జంజాల యాకూబ్,ఇటుకాల యాకయ్య,తడుగుల జనార్దన్, ఈదునూరి లింగయ్య,కొలకనూరి శంకర్, తాతికాయల యాకయ్య, ఈదునూరి శ్రీనివాస్, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

## . గ్రామపంచాయతీ కార్యదర్శి అనురాధ





**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్ 14 (జర్నలిస్ట్ వార్త):** పౌష్టికాహారం తోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారు లు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని గ్రామపంచాయతీ కార్యదర్శి అనురాధ అన్నారు. మండలంలోని రాఘవ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఒకటవ, రెండవ అంగన్వాడి సెంటర్లఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడి టీచర్ లు సిహెచ్ సుకన్య, జే అనసూర్య అధ్యక్షతన పోషణ మాస మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఆరోగ్యకరమైన వంటకాలపై సమావేశం నిర్వహించి, స్థానిక ఉత్పత్తులు, బొమ్మలు, పౌష్టికాహార పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రాంగణం లో మొక్కలు నాటి, కిశోర బాలికల కోసం రక్తపరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అనురాధ మాట్లాడుతూ సమతుల ఆహారం తో సంపూర్ణ ఆరోగ్య సమసమాజం రూపుదిద్దుకుం టుందని అన్నారు. ఈ నెల16వ తేదీ వరకు జరగనున్న పోషణ మహోత్సవాల్లో అంగన్వాడీ టీచర్లు ప్రతి ఇంటిని సందర్శించి పోష ణలోపంఉన్న గర్భిణీలను, తల్లులను, చిన్నారులను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం ఈ కార్యక్రమ ముఖ్యఉద్దేశం అని తెలిపారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణ కు చర్యలు తీసుకోవాలని సూచించారు.పిల్లలకు సక్ర మంగా పోషకాహారంఅందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి టీచర్ల పై ఉందని అన్నారు. పోష ణ మాస ఉత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్లు సిహెచ్ సుకన్య, జె అనసూర్య, గ్రామ పెద్దలు, యువకులు,ఆశా కార్యకర్త లు, గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## -ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు.



**బయ్యారం/అక్టోబర్ 14(జర్నలిస్ట్ వార్త):** వర్షానికి తడిసిన మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలో అకాల వర్షానికి అనేక చోట్ల రోడ్డుపై ఆరబెట్టి విక్రయానికి సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంట తడిసి ముద్ద అయిపోయింది.అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి యూరియా కొరత వలన పంట దిగుబడి తగ్గిపోయి పెట్టిన పెట్టుబడి అయిన వస్తదా రాదా అని ఆందోళన చెందుతున్న సమయంలో అకాల వర్షం వలన మూల్గే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేసిందని అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.పంటల భీమా పథకం ఉన్నప్పటికీ రైతులకు ఏ మాత్రం ఉపయోగపడడం లేదని కాగితాలకే పరిమితమైందని,రైతాంగానికి పంటల భీమపథకాన్ని అమలు చేయాలని అనేక ఉద్యమాలు చేసినప్పటికీ కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం వ్యవసాయ రంగాన్ని,రైతాంగాన్ని ఆదుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు భీమపథకం అమలుకు పూనుకోవడం లేదని విమర్శించారు.రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలని,ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కనీసం మద్దతు ధరకు తడిసిన,రంగు మారిన మొక్కజొన్న పంటను మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని,అలాగే పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలని,ప్రైవేటు వ్యాపారస్తుల దోపిడిని అరికట్టాలని ప్రభుత్వాన్ని అఖిలభారత రైతు కూలి సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# యూరియా కోసం వెళ్తూ గాయపడ్డ బాధితులకు ఆర్థిక సహాయం.

## -బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్.



**బయ్యారం/అక్టోబర్14(జర్నలిస్ట్ వార్త):**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశానుసారం మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో గురిమెల్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సమక్షంలో బయ్యారం మండలం ఉప్పలపాడు పిఏసిఎస్ సబ్ సెంటర్ కు గత నెల యూరియ కోసం వెళ్తున్న క్రమంలో ప్రమాదవశత్తు ఆటో బోల్తా పడి గాయాలపాలైన 8 మంది బాధిత కుటుంబాలు అయినా మాలోత్ మంగమ్మ,మాలోత్ లక్ష్మి,మాలోత్ వస్య,బోడ లక్ష్మి,బోడ కిషన్,గలిగి సారమ్మ,వజ్జ సూరమ్మ,వజ్జ బుచ్చయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రతి కుటుంబానికి 2 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బానోత్ మురలి కృష్ణ,గంగుల సత్యనారాయణ,వజ్జ భద్రయ్య,నిమ్మల రామారావు,శిరంశెట్టి సాంబయ్య,అల్లం వెంకన్న,ధర్మసోత్ నర్సు,నక్క వెంకన్న,యాకుబ్ పాషా, పటేల్ లక్ష్మయ్య,లచ్చు,నరేందర్, హతిరం,సదానందం,రమేష్, మునిందర్,కాయం వెంకన్న,రాము, కలిమ్,మధు,సక్రు,బిక్షం,శ్రీను శ్రీకాంత్, రఘు,అశోక్,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి





## - డిడబ్ల్యూఓ సరస్వతి

**హుజురాబాద్ అక్టోబర్14 (జర్నలిస్ట్ వార్త):** పోషణ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజున ఐసిడిఎస్, హుజురాబాద్ ప్రాజెక్టు పరిధి, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిడబ్ల్యూఓ సరస్వతి మాట్లాడుతూ పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా మనం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. శరీరానికి ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్, కార్బోహైడ్రేట్స్, కొవ్వు పదార్థాలు అవసరమన్నారు. ప్రతిరోజు మనం వాడుతున్న ప్లాస్టిక్ ను తగ్గించి, పర్యావరణాన్ని రక్షించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, సీజనల్ వ్యాధులు, న్యూట్రిషన్, జంక్ ఫుడ్, సింగిల్ యూస్ ప్లాస్టిక్ లపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, ఏసిపి వి మాధవి, మునిసిపల్ కమిషనర్ కే సమ్మయ్య, సిడిపిఓ సుగుణ, ఏసిడిపిఓ ప్రవళిక, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎన్ నారాయణరెడ్డి, డాక్టర్ మౌనిక, మున్సిపాలిటీ మేనేజర్ భూపాల్ రెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్లు పద్మ, రమ, శ్యామల, శిరీష, స్వరూప, జ్యోతి, పోషణ అభియాన్ న్ బ్లాక్ కో ఆర్డినేటర్ కె నాగరాజు, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మూడు నుండి ఐదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం/ అక్టోబర్ 14(జర్నలిస్ట్ వార్త):**బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల తహశీల్దార్ నాగరాజు, ఇంచార్జ్ ఎంపిడిఓ దైవదినం అధ్యక్షతన నిర్వహించిన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు.మండలంలో అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రుల్లో వైద్యం చెయించుకున్న పేదలకి అండగా నిలవాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం 42 మంది లబ్ధిదారులకు13,58,000 వేల రుపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆపదలో ఉన్న పేదలందరిని ఆదుకోవాలనే సంకల్పంతో మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,వీరబోయిన సంపత్,పగడాల శ్రీనివాస్,చేరుకుపల్లి నర్సయ్య తదితరులు పాల్గోన్నారు.

# అన్ని వయసుల వారు పౌష్టికాహారాన్ని తీసుకునే విధంగా ప్రోత్సహించాలి





**నర్సంపేట/అక్టోబర్ 14(జర్నలిస్ట్ వార్త):** సమాజంలోని ప్రతి ఒక్కరు బాధ్యతగా మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం 1908 కి ఇవ్వాలి. అదేవిధంగా అన్ని వయసుల వారు పౌష్టికాహారాన్ని తీసుకునే విధంగా ప్రోత్సహించాలని డాక్టర్ శ్రావణ్ ఐకేపీ ఏపీఎం ఝాన్సీ, మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి అన్నారు.పోషణ మాసం సందర్భంగా నర్సంపేట అంగన్వాడి కేంద్ర పరిధిలోని పాఖాల మహిళా బ్యాంకులో పోషణ సంబరాలు, నషా ముక్త భారత్ అభియాన్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. నర్సంపేట సెక్టార్ సూపర్వైజర్ రమా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్ ఐకేపీ ఏపీఎం ఝాన్సీ, మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లల వరకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఆటపాటల ద్వారా పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు కలిగిస్తున్నారని అంగన్వాడీ కేంద్రంలోని సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేటి యువతే రేపటి బంగారు భవిష్యత్తుకు మూలం .అలాంటిది నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై వ్యక్తిగత ఆనందంతో పాటు ఈజీ మనీకి అలవాటు పడ్డారని, దీనివల్ల సమాజం మొత్తం పెడదోవ పడుతుందని దీనిని నివారించడానికి ప్రతి తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై దృష్టి పెట్టి పిల్లల ప్రవర్తనలో మార్పులు కలిగి ఉన్నట్లయితే వారిని మార్చే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని రాజమణి ఆదేశాలతో మహిళా సాధికారత కేంద్రం తరపున జిల్లా కోఆర్డినేటర్ పావని డ్రగ్స్ పై ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంకు లీగల్ అడ్వైజర్ పెండెం శివానంద్ చట్టాలపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ మాధవి , అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నల్ల భారతి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గొర్రె రాధ , ఏ ఎన్ ఎం సునీత, ఆశా మంజుల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి పద్మ, కీసరి విజయ, రంజిత్, అంగన్వాడి మండల అధ్యక్షురాలు దాసరి రమాదేవి, మండల పరిధిలోని టీచర్లు, ఆశా కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

# సర్దార్ 150 ఐక్యత ప్రచారం ప్రారంభం పరిచయం




**ఖమ్మంబ్యూరో/అక్టోబర్14 (జర్నలిస్ట్ వార్త):** భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం తరపున కేంద్ర యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత ద్వారా అక్టోబర్ 6వ తేదీన సర్దార్ 150 వ ఐక్యత మార్చి పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఐక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యతలను దేశ యువతలో పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ దేశవ్యాప్త కార్యక్రమం లో భాగంగా భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన నేతల త్యాగాలను స్మరించుకోనున్నారు. ఈ ప్రచార కార్యక్రమం కేంద్ర యువజన సర్వీసులు వ్యాస రచన, సర్దార్ ఏ150 యంగ్ లీడర్స్ ప్రోగ్రాం క్విజ్ కాంపిటీషన్స్ ఉండనున్నాయి. ప్రచార దశ సర్దార్ 150 యూనిటీ మార్చ్ అనేది ఈ క్రింది దశల్లో దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారు. 1. జిల్లాస్థాయి పాదయాత్రలు ( అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు) అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో అన్ని జిల్లాల్లో మూడు రోజులపాటు 8 నుంచి పది కిలోమీటర్ల ప్రాంతాన్ని అనుసంధానం చేసేలా పాదయాత్రలు నిర్వహించనున్నారు

# రాష్ట్రపతి ప్రశంసాపత్రం పొందిన సంధ్యారాణికి కిష్టారం గ్రామస్తుల సత్కారం

**సత్తుపల్లి/అక్టోబర్ 14(జర్నలిస్ట్ వార్త ):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి ప్రశంసాపత్రం పందిన శీలం సంధ్యారాణిని కిష్టారం గ్రామ ప్రజలు మంగళవారం ఘనంగా సత్కరించారు. వివరాలలోకి వెళితే కిష్టారం గ్రామానికి చెందిన శీలం వెంకటేశ్వరరావు,శివకుమారి దంపతుల కుమార్తె సంధ్యారాణి ఆ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 2016-17 లో పదవ తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణురాలైంది.ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో చదివింది.ఎమ్మెస్సీ బయో టెక్నాలజీ తమిళనాడు రాజధాని చెన్నైలోని సెంట్రల్ యూనివర్శిటీలో పూర్తిచేసి గోల్డ్ మెడల్ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి స్వీకరించింది. ఈ సందర్భంగా కిష్టారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య



అతిధిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ సంధ్యారాణిని సత్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్రపతి నుండి గోల్డ్ మెడల్ సాధించిన సంధ్యారాణిని ప్రతి విద్యార్థి స్పూర్తిగా తీసుకోవాలని కోరారు.ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధించే వరకు కృషి చేయాలని సూచించారు.సంధ్యారాణి విద్యార్థులతో మాట్లాడుతూ తన లక్ష్య సాధనకు ప్రణాళికా బద్దంగా కృషిచేసిన విధానాన్ని వివరించారు. కిష్టారం గ్రామ ప్రజలు సంధ్యారాణిని,తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉడతనేని అప్పారావు,కొడిమెల అప్పారావు, నరుకుళ్ళ శేషగిరి, ఎన్,అప్పారావు,జి.వి.రమణ,మల్లికార్జున్, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు నిలిపివేతతో

# యువతలో నిరాశ - ప్రజల్లో చర్చ

## కోర్టు స్టే తో ఎన్నికల ఉత్సాహానికి బ్రేక్

**హనుమకొండ బ్యూరో/అక్టోబర్14(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలకు కోర్టు స్టే పడడంతో గ్రామాల రాజకీయ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పటికే ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల కావడంతో గ్రామాలు రాజకీయ చర్చలతో కిక్కిరిసిపోయాయి. ఎవరెవరు పోటీ చేస్తారో, ఎవరికీ ఏ రిజర్వేషన్ వస్తుందో అనే ఆసక్తి గ్రామస్థులందరిలో కనిపించింది.

అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకుంటూ ప్రచారానికి సన్నాహాలు ప్రారంభించగా, కోర్టు ఆదేశాలు వచ్చి ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడంతో ఆ ఉత్సాహం ఒక్కసారిగా చల్లారిపోయింది. ఇది ముఖ్యంగా యువ అభ్యర్థులలో నిరుత్సాహాన్ని కలిగించింది.



సీనియర్ జర్నలిస్ట్ కొట్టే సుధాకర్ లెనిన్
-ధర్మసాగర్ :9908401581

### ప్రజా సేవా సంకల్పంతో ముందుకు వచ్చిన యువతకు నిరాశ

ఇటీవల కాలంలో గ్రామీణ స్థాయిలో రాజకీయాల పట్ల యువతలో ఆసక్తి పెరిగింది. గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన వంటి అంశాలతో ముందుకు రావాలనుకున్న అనేక మంది యువ అభ్యర్థులు ఈ ఎన్నికలను తమ జీవితంలో ఒక అవకాశం అని భావించారు.

రిజర్వేషన్ ప్రకారం పోటీ చేయాలన్న ఉత్సాహం, ప్రజల్లో పేరు సంపాదించాలనే తపన, ప్రజాసేవలో భాగం కావాలన్న సంకల్పం ఉన్న యువతకు కోర్టు స్టే నిర్ణయం కాస్త నిరాశ కలిగించింది. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో అనే అనిశ్చితి వారిని అయోమయంలోకి నెట్టింది.

### ఆర్థిక బలం ఉన్నవారికే ఆధిక్యం

గ్రామాల్లో గత కొన్నేళ్లుగా రాజకీయాల రూపం మారిపోయిందని ప్రజలు చెబుతున్నారు. ప్రజల్లో బలం, సేవాభావం లేకపోయినా డబ్బు బలం ఉన్నవారే ఎన్నికల్లో ముందుకు వస్తున్నారు. “ఎవరి దగ్గర ఎక్కువ డబ్బు ఉంటే, అతనికే పదవి దక్కుతుంది” అన్న భావన గ్రామ ప్రజల్లో పెరిగిపోతోంది. సర్పంచ్, ఎంపీటీసీ పదవులు ప్రజలకు సేవ చేయడానికి కంటే ప్రతిష్ఠ కోసం, లేదా వ్యాపార లాభాల కోసం కోరుకునే వారిలో ఈ పోటీ కనిపిస్తోంది. దీని వలన నిజాయితీ గల, సేవాభావం కలిగిన యువతకు అవకాశాలు తగ్గిపోతున్నాయి.

### రాజకీయ పార్టీల టిక్కెట్ల పంపిణీపై విమర్శలు

వివిధ రాజకీయ పార్టీలు కూడా ప్రజాభిమానం, సేవా చరిత్ర కంటే డబ్బు పలుకుబడి ఉన్నవారిని టిక్కెట్లకు ఎంపిక చేస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ స్థాయిలో పార్టీలు వాస్తవంగా ప్రజలకు సేవ చేయగల సామర్థ్యాన్ని కంటే ఆర్థిక సహకారాన్ని ఎక్కువగా పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ఇది ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోంది. “ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించగల యువతకు అవకాశం ఇవ్వకపోతే రాజకీయాల అర్థమే ఏమిటి?” అని కొందరు గ్రామ పెద్దలు ప్రశ్నిస్తున్నారు.

### ప్రజల్లో చర్చ - “డబ్బు పెట్టి గెలిచిన వారు సేవ చేస్తారా?”

గ్రామాలలో ఇప్పుడు సాధారణ ప్రజల్లో ఒక చర్చ నడుస్తోంది %-% “ఎన్నికల్లో డబ్బు పెట్టి గెలిచిన వారు తర్వాత ప్రజల కోసం ఎంత పని చేస్తారు?” అనే ప్రశ్న. ఎన్నికలు ప్రజాసేవకుల ఎంపికకు వేదికగా ఉండాలి, కానీ ఇప్పుడు అవి డబ్బు ఆధారిత పోటీగా మారిపోతున్నాయనే భావన విస్తరించింది.

ఇంకా కొందరు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు %-% “గ్రామ అభివృద్ధి కోసం శ్రమించే వారిని మద్దతు ఇవ్వాలి. డబ్బుతో కాదు, పనితో గెలవాలి” అని.

### మంచి నాయకుల కోసం ప్రజల్లో ఎదురుచూపులు

కోర్టు స్టే వల్ల ఎన్నికల హడావిడి తగ్గిపోయినా, ప్రజల్లో మాత్రం మంచి నాయకుల కోసం ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. గ్రామానికి నిజంగా సేవ చేయగలవారే గెలవాలన్న ఆశ ప్రతి గ్రామంలో వినిపిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్నది ఇంకా స్పష్టత రాలేదు కానీ, ఈ విరామం ప్రజలలో రాజకీయాలపై ఆలోచన కలిగించింది. “డబ్బు కంటే నిజాయితీ గెలవాలి” అనే నమ్మకం ప్రజల్లో మెల్లగా బలపడుతోంది.

మొత్తం మీద, కోర్టు స్టే కారణంగా ఎన్నికల వేడి తగ్గినా, ప్రజల్లో మంచి నాయకత్వం కోసం ఆశా కిరణం మాత్రం ఇంకా మిగిలే ఉంది. నిజాయితీతో, సేవాభావంతో పనిచేసే యువతకు అవకాశం ఇవ్వాలన్న ప్రజల ఆకాంక్ష మరింతగా వ్యక్తమవుతోంది.

# పోలీసుల దాతృత్వం..

## మల్లారం గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ వితరణ..




**తల్లాడ/అక్టోబర్14(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన కానిస్టేబుళ్లు గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటూ, పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఔదార్యాన్ని చాటుకుంటూ గ్రామస్తుల మన్నులను పొందుతున్నారు. దీనిలో భాగంగా మంగళవారం మల్లవరం గ్రామపంచాయతీకి రూ.70వేల విలువైన ఫ్రీజర్ బాక్స్ (శీతల శవపేటిక) పంచాయతీ కార్యదర్శి సిద్ధిక్ మియాకు అందజేశారు. గ్రామస్తులు చనిపోయిన సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన కానిస్టేబుల్స్ వారి ఆర్థిక సహాయంతో ఫ్రీజర్ బాక్సును గ్రామానికి వితరణ చేశారు. మల్లారం కానిస్టేబుల్స్ గ్రామానికి చేస్తున్న సేవలకు గ్రామ పెద్దలు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లారం కానిస్టేబుల్స్ పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి



**రాయపర్తి/అక్టోబర్ 14(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని పానీష్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ లాలు నాయక్ భార్య బానోత్ కైక ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం ఆమె చిత్రపటానికి మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళ్లు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జినుగు అనిమి రెడ్డి,రంగు కుమార్ గౌడ్,మాజి సర్పంచ్ భూక్యా భద్రు నాయక్,ఏలమంచి శ్రీనివాస్ రెడ్డి,చిన్నాల లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

### మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక




హైదరాబాద్,**అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్‌లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్ల నమోదుకు భారత రాష్ట్ర సమితి, భాజపాలదే బాధ్యతని అన్నారు. మాగంటి సునీతతో కన్నీరు పెట్టిస్తూ.. గులాబీ పార్టీ ఓట్లు దండుకోవాలని చూస్తోందని పొన్నం విమర్శించారు. ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గట్టి బుద్ధి చెప్పబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పరంగా ఏ మాత్రం ముందుకు సాగలేదని, ఇప్పుడు ప్రజలే ఆ విఫలతకు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో ఒక్క రోడ్డు సరిచేయలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఓట్ల కోసం నటన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే ఆ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలకూ ప్రజలు సరైన పాఠం చెప్పబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈసారి ఓటర్లు మోసపోవడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు.

---------

## కళ్యాణి లక్ష్మి చెక్కులు పంపిణీ



**ఖమ్మం బ్యూరో/అక్టోబర్14 (జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం 43వ డివిజన్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి,తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం 43వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాంపాటి వెంకన్న ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ చేతుల మీదగా నలుగురు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీపిఓ వీరన్న, కుక్కల గురుమూర్తి, దోతుల చైతన్య, ఎండి గౌస్ పాషా, డి వీరభద్ర నాయక్, ఇటికాల లత, పి అనంత రాములు, డి జాను, బాలు, పూర్ణ, వీరన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

### - వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య





**రాయపర్తి/అక్టోబర్ 14(జర్నలిస్ట్ వార్త):** ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య అన్నారు.మంగళవారం మండలంలోని మైలారం గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి నర్సయ్య మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు తో గ్రామంలో ఎలాంటి అవాంచనీయ,అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా నివారించవచ్చని అన్నారు.నేరాలు జరిగినప్పుడు నేరస్థులకు శిక్ష పడటానికి సీసీ కెమెరాలు ఎంతోగానో ఉపయోగపడతాయని అన్నారు.దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకర విషయం అన్నారు.మైలారం గ్రామం లాగే మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాస రావు, ఎస్ఐ రాజేందర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల, పొన్నంలకు మానవత్వం ఉందా

### మాగంటి సునీతను అవమాన పరుస్తారా

### మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస గౌడ్



హైదరాబాద్,**అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త) ::**మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లకు మానవత్వం ఉందా? వాళ్లు మనుషులేనా? అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఆడబిడ్డ అయిన మాగంటి సునీతను అవమానించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గోపన్న అమర్ రహే అంటుంటే, తన భర్త గోపినాథ్‌ను గుర్తు చేసుకొని మాగంటి సునీత ఏడుస్తుంటే డ్రామా అంటారా తుమ్మల నాగేశ్వరరావు? కమ్మ సామాజిక వర్గం ఓటు వేస్తే గెలిచిన తుమ్మల, అదే వర్గానికి చెందిన నేత గోపినాథ్ సతీమణిని డ్రామా అంటారా? అని ప్రశ్నించారు. మాగంటి సునీతకు మంత్రుల వ్యాఖ్యలు తీవ్ర మనస్తాపం కలిగించాయని, వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రుల మాటలను తెలంగాణ ఆడబిడ్డలు గమనించాలి అని ఆయన వ్యాఖ్యానించారు. యువకుడు..అలాగే, ప్రెస్ మీట్ సమయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి మంత్రుల పక్కనే కూర్చున్నా, ఆడబిడ్డ అవమానింపబడుతుండగా మౌనంగా ఉన్నారని గౌడ్ విమర్శించారు. రాజీవ్ గాంధీ చనిపోయినప్పుడు పార్టీలకతీతంగా అందరం బాధ పడ్డామని, ఇప్పుడు మాగంటి సునీత తన భర్తను గుర్తుచేసుకొని ఏడుస్తుంటే దాన్ని డ్రామా అంటారా? ఇది సిగ్గుచేటు అని మండిపడ్డారు. మాగంటి సునీత భావాలను దెబ్బతీసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

### నీటిపాదరుదల శాఖలో కుదపు

## 106మంది ఇంజనీర్ల తక్షణ బదిలీ

హైదరాబాద్,:**అక్టోబర్14 ( జర్నలిస్ట్ వార్త) :**
నీటిపారుదల శాఖలో అవినీతి అధికారుల వ్యయహారం కలకలం రేపుతున్న తరుణంలో ..హైదరాబాద్ సర్కిల్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 106 మంది ఇంజినీర్లను బదిలీ చేస్తూ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్‌వోసీల జారీ విషయంలో ఇంజినీర్లపై వచ్చిన ఆరోపణల ఆధారంగా ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. బదిలీ అయిన ఇంజినీర్లలో ఈఈలు, డీఈఈలు, ఏఈఈఈలు ఉన్నారు. గతంలో వచ్చిన ఆరోపణలతోపాటు, క్షేత్ర స్థాయిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు రావడంతో సమూల ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం క్షేతస్థాయి ఇంజినీర్లను బదిలీ చేసింది. హైదరాబాద్ సర్కిల్ పరిధిలోనే 60 మందికిపైగా ఇంజినీర్లపై బదిలీ వేటు వేయడం గమనార్హం. వీరంతా ఒకేచోట తిష్టవేసి అక్రమలకు పాల్పడుతున్నారని ప్రభుత్వానికి నివేదికలు అందాయి. దీంతో వీరిని బదిలీలతో సమస్యకు చెక్ పెట్టాలని చూస్తోంది.

## రేజర్లలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**వైరా/అక్టోబర్14(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో సత్తుపల్లి లైన్స్ క్లబ్, వైరా కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరం మంగళవారం విజయవంతమైంది. ఈ ఉచిత వైద్య శిభిరంలో సుమారు 200మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 25మందికి కంటి అపరేషన్స్ గుర్తించారు. ఈ సందర్భంగా క్యాంపు చైర్మన్ పెనుగొండ రమేష్, క్యాంపుకు సహకరించిన జక్కుల ప్రభాకర్ మాట్లాడుతూ వైరా కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. పేదలకు సేవ చేయటం ద్వారా మానవ జన్మకు సార్ధకత ఉంటుందన్నారు. లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఐ హాస్పిటల్ చైర్మన్, ఐ హాస్పిటల్ నిర్వాహకులు లయన్ శ్యాంబాబు ఉంద్రు, డాక్టర్ రవిచంద్ర, కంటి ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వీస్ కోఆర్డినేటర్ గంద్ర సోమిరెడ్డి, జోన్ చైర్మన్ రమేష్, సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవి, సెక్రెటరీ ఎమ్మెస్ ఎన్వి రమణ, ట్రెజరర్ వెంకటేశ్వరరావు, సత్తుపల్లి లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.